# GOVERNMENT DEGREE COLLEGE

# ARAKU VALLEY, ASR DISTRICT

# DEPARTMENT OF TELUGU

# BEST PRACTICES

The Department of Telugu plays a vital role in preserving, promoting, and enriching the Telugu language, literature, and culture. The following best practices ensure academic excellence, cultural engagement, and student development.

The department adopts student-centered teaching approaches such as interactive lectures, storytelling, group discussions, and digital learning tools. Audio-visual aids, presentations, and language labs are used to enhance understanding of Telugu literature and grammar.

**TELUGU LANGUAGE DAY:**





**అరకు: ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాలు**

అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరిపారు. గిడుగు రామూర్తి, మేజర్ ద్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు భాష గొప్పతనం, క్రీడల్లో ద్యాన్ చంద్ విజయాల గురించి ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ డా.కొండబాబు తెలిపారు. ఇటాలియన్ అఫ్ ద ఈస్ట్ గా తెలుగు భాష పిలవబడిందని, క్రీడల్లో కళాశాల సాధించిన ప్రగతిని స్పోర్ట్స్ ఇన్‌ఛార్జ్ నాగబాబు వివరించారు.

09:19 pm,29th Aug 2025



సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం, 27, ఆగస్టు, 2025

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

అరకులోయటౌన్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పద్య పఠనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు తెలుగు అధ్యాపకులు ఎస్.సోంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాతృభాషపై మమకారాన్ని పెంచుకోవాలని, భాషపై పటుసాధించాలన్నా. పోటీలను అధ్యాపకులు పర్యవేక్షించారు. విజేతలకు 29న బహుమతులు, సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. ఎన్ఎస్ఎస్ పీవోలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి, అధ్యాపకులు లచ్చన్న, రాజు, గణేష్, సునీల్ కుమార్, భవాని, అంబిక, సురేష్, కామేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న అధ్యాపకులు

Telugu Language Day, also known as *Telugu Bhasha Dinotsavam*, is celebrated every year on **August 29** to honour the birth anniversary of the great Telugu poet Gidugu Venkata Ramamurthy.





**అరకు: ఘనంగా భగత్ సింగ్, గుర్రం జాషువాల జయంతి**

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా భగత్ సింగ్ , గుర్రం జాషువా జయంతి ఘనంగా జరిపారు. ముందుగా భగత్ సింగ్, జాషువా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డా నాయక్ మాట్లాడుతూ. భగత్ సింగ్ గొప్ప దేశ స్వాతంత్ర్య సమరయోధిడిగా చరిత్రలో నిలిచిపోయారని, కవిత్వము ఆయుధంగా మూఢాచారాలపై తిరగబడిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని కొనియాడారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Bhagat Singh was a brave Indian freedom fighter and revolutionary. He was born on September 28, 1907, and played a major role in India’s struggle for independence from British rule.

Gurram Jashuva was a renowned Telugu poet and social reformer. He was born on September 28, 1895, and is known for his powerful writings against social inequality and discrimination.




Valmiki Maharshi Jayanti is celebrated to honour the birth anniversary of Sage Valmiki, the great author of the epic *Ramayana*. He is known as the "Adi Kavi" (first poet) of Sanskrit literature.



ప్రజలకు, అధికారులకు మధ్య వారధి

డెక్కన్

తెలుగు దినపత్రిక

Sun Feb 22 2026

https://www.netideccan.com

## మహిళ, బాలుర డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు

అరకులోయ డెక్కన్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు, హిందీ విభాగాలు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. కళాశాల ప్రిన్సిపాల్ కె భరత్ కుమార్ నాయక్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి చలపతి రావు నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. ప్రిన్సిపాల్ పి చలపతి రావు మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని తెలిపారు. 1999 నవంబరు 17న యునెస్కో ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని గుర్తుచేశారు. మాతృభాష అంటే పుట్టినప్పటి నుంచి వినే భాష అని, దాని ద్వారా సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలు తెలుసు కుంటామని వివరించారు. మాతృభాషలోనే భావాలను స్పష్టంగా వ్యక్తపరచగలమని, దానిని రక్షించడం అందరి బాధ్యత అని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ కె. భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ మాతృభాషపై పట్టు ఉంటేనే ఇతర భాషలు సుల భంగా అర్థమవుతాయని పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పిన "దేశబాషలందు తెలుగు లెస్స" అనే మాటను ఉదహరిస్తూ, మన భాషను గౌరవిస్తూ ఇతర భాషల పట్ల కూడా పరిజ్ఞానం సంపాదించాలని సలహా ఇచ్చారు. తెలుగు అధ్యాపకులు ఎస్. సోంబాబు మాతృభాష గొప్పతనాన్ని, ఇతర భాషల ప్రయోజనాలను వివరించారు. హిందీ అధ్యాపకులు డా. సుభాన్ బోడ్నాయక్ ఇంట్లో పాఠశాలల్లో మాతృభాషను ప్రోత్సహించాలని, మాతృభాషలో చదవడం, రాయడం అలవాటు చేసుకోవాలని, స్థానిక సాహిత్యం, సంస్కృతిని కాపాడాలని తెలిపారు. భాషలు సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని విద్యార్థులకు ఉపదేశించారు. తెలుగు అధ్యాపకురాలు మర్రి రోజా రాణి మాట్లాడుతూ, మాతృభాష ప్రతి వ్యక్తికి మొదటి గురువు అని, భావాలను సహజంగా వ్యక్తపరిచే సాధనమని చెప్పారు. చిన్నపిల్లల విద్యాభివృద్ధికి మాతృభాష చాలా అవసరమని, దానిలో నేర్చుకోవడం వల్ల అవగాహన శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. కొండబాబు, ఎన్ఎస్ఎస్ పిఓలు పి. నాగబాబు, వై. విజయలక్ష్మి, ఎం. అనిత కుమారి, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి. సుందరిరాణి, బి లచ్చన్న తదితరులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు విశేషంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

International Mother Language Day is celebrated every year on **February 21** to promote linguistic and cultural diversity around the world.

The day highlights the importance of preserving native languages and respecting all languages and cultures. It encourages people to learn and use their mother tongue in daily life.